విద్యార్థి దీక్షిత్‌కు ఎస్పీ అభినందన

అభినందిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం ప్రగతిమైదాన్, ఫిబ్రవరి 14: ఈ నెల 11, 12 తేదీల్లో హైదరాబాద్ రామాంతపూర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ క్రీడాపోటీల్లో రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం విద్యార్థి జర్పుల దీక్షిత్ పతకాల పంట పండించాడు. 100 మీటర్లు, 200 మీటర్లు, లాంగ్ జంప్‌లో మూడు బంగారు పతకాలు; డిస్కస్ త్రో, 400 మీటర్లలో రెండు రజత పతకాలు సాధించి చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నాడు. ఆయనను ఎస్పీ రోహిత్‌రాజు శుక్రవారం అభినందించారు. ఎంటీవో సుధాకర్‌రావు, కాలేజీ పీడీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

కాలనీవాసులతో మాట్లాడుతున్న ఏఎస్పీ

భద్రాచలం, ఫిబ్రవరి 14: భద్రాచలం పట్టణంలో దొంగతనాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని అయ్యప్పకాలనీ, రెవెన్యూ కాలనీవాసులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా కాలనీల్లో తరచూ దొంగతనాలు చోటు చేసుకుంటుండంతో కాలనీల్లో పెద్దలు కమిటీలు వేసుకుని ప్రధాన వీధుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను నియంత్రించవచ్చన్నారు. సమావేశంలో సీఐ రమేష్, ఆయా కాలనీల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

250 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఇల్లెందు, ఫిబ్రవరి 14 : వాహన తనిఖీల్లో భాగంగా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీ పట్టుబడింది. ఈ ఘటన మర్రిగూడెం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గుండాల సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కొమరారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బోడు వైపు నుంచి అనుమానాస్పదంగా వెళ్తున్న లారీని ఆపి తనిఖీ చేశారు. రేషన్ బియ్యం ఉన్నట్లుగా గుర్తించి.. లారీలో ఉన్న లాలు అనే వ్యక్తిని పోలీసులు ప్రశ్నించారు. టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం సేకరించి గాదెపాడు గ్రామానికి చెందిన గౌతమ్ అనే వ్యక్తికి అమ్ముతున్నట్లు తెలిపాడు. లారీలో 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. ఐదుగురు నిందితులు భూక్యా లాలు(టేకులపల్లి), జంపాల గౌతమ్(గాదెపాడు), లకావత్ జామ్ల(దాస్‌తండా), ఆకునూరి నరేశ్(ఇందిరానగర్), ఎస్‌కే సైదా(జగ్గయ్యపేట)పై కొమరారం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రకటన
కొటేషన్‌ల కోసం ఆహ్వానం
గోద్రేజ్ ఆగ్రోవెట్ - ఆయిల్ ఫామ్ బిజినెస్
Fresh Fruit Bunches (FFB) సేకరణ మరియు రవాణా సేవల కోసం అనుభవజ్ఞులైన మరియు నమ్మకమైన సంస్థల నుండి కొటేషన్‌లను ఆహ్వానిస్తోంది. ఈ సేవలు ఖమ్మం జిల్లాలోని పలు ప్రదేశాల నుండి చింతంపల్లి, సీతానగరం మరియు చ.పోతేపల్లి ఫ్యాక్టరీలకు సరఫరా చేయబడుతుంది
ఆసక్తి గల సంస్థలు లేదా వ్యాపారవేత్తలు మరింత సమాచారం కోసం దిగువన పేర్కొన్న అధికారి సంప్రదించగలరు.
B.NARSIMHA MURTHY
Manager Logistics-7331148695
Ch Pothepalli, Dwaraka Tirumala Mandal, Eluru, AP.-534451
గమనిక : కొటేషన్‌లను సమర్పించడానికి ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించగరు

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

కలెక్టర్ జితేష్ వి పాటిల్

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేస్తున్న కలెక్టర్

అశ్వాపురం, ఫిబ్రవరి 14: మండల కేంద్రంలోని గౌతమినగర్ కాలనీలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న డీఏఈ బ్యాడ్మింటన్ క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. క్రీడల ద్వారా పట్టుదల, క్రమశిక్షణతో పాటు మానసిక శారీరిక దృఢత్వం పెంపొందించుకోవచ్చన్నారు. వెటరన్ మహిళల సింగిల్ పోటీలో జయశీలపై గెలుపొందిన శానిటరీ సింగ్‌కు వెటరన్ పురుషుల సింగిల్స్ భూపేందర్ సింగ్ రావత్‌పై విజయం సాధించిన మనోజ్ బుజ్వాల్‌కు, మహిళల డబుల్స్‌లో రాను బట్, సురభిచంద్రలపై విజయం సాధించిన సప్రా, వాసుమతి అజంతా జట్టు క్రీడాకారులకు, పురుషుల సింగిల్స్‌లో మోహన్ మోటూరుపై విజయం సాధించిన కందిపల్లి గోపికి, పురుషుల డబుల్స్‌లో గౌరవ మౌర్య, మాణిక్యంపై విజయం సాధించిన దీపాయన్ సహా, మోహన్ మాటూరి గోల్కొండ జట్టు క్రీడాకారులను అభినందించి బహుమతులు ప్రధానం చేశారు. హెవీ వాటర్‌ప్లాంట్ మణుగూరు జీఎంహెచ్‌కె.శర్మ, డీజీఎం శ్రీనివాసరావు, సీఈవో రఫిక్ అహ్మద్, సీహెచ్.కోటేశ్వరరావు, తహసీల్దార్ స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూమిని పరిశీలించిన కలెక్టర్

ఇల్లెందు, ఫిబ్రవరి 14: ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపాన ఉన్న వివాదాస్పద భూమిని కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం పరిశీలించారు. తహసీల్దార్ రవికుమార్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

జడ్జిపై దాడికి న్యాయవాదుల ఖండన

కొత్తగూడెం టౌన్: మాట్లాడుతున్న తోట మల్లేశ్వరరావు

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 14: రంగారెడ్డి జిల్లాలో న్యాయమూర్తిపై దాడిని కొత్తగూడెం బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. బార్ అసోసియేషన్ హాల్‌లో శుక్రవారం అత్యవసర సమావేశంలో ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, బాధ్యుడు ఎంఎస్.రవిచంద్ర మాట్లాడారు. మొత్తం న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా దీనిని భావిస్తున్నామని అన్నారు. దాడికి నిరసనగా విధులు బహిష్కరించారు.

దమ్మపేట, ఫిబ్రవరి 14: దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు వద్ద న్యాయవాదులు శుక్రవారం నిరసన తెలిపారు. ఆ తర్వాత విధులు బహిష్కరించారు.

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 14: రంగారెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు మహిళా న్యాయమూర్తిపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ మణుగూరు బార్ అసోసియేసన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు బహిష్కరించారు. మహిళా జడ్జిపై జరిగిన దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి ఘటనలు జరుగకుండా జడ్జీలకు రక్షణ కల్పించాలని కోరారు.

పుల్వామా దాడిలో అమరులకు నివాళి

నివాళులర్పిస్తున్న పెన్షనర్లు

భద్రాచలం, ఫిబ్రవరి 14: 2019 ఫిబ్రవరి 14న జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారిలో భారత సైనికులను తీసుకెళ్తున్న వాహన కాన్వాయ్‌పై కారుతో జరిగిన ఆత్మాహుతి దాడిలో 40 మంది సైనికులు అమరులయ్యారు. భద్రాచలం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఏఎస్ఐ బైరు నర్సింహారావు ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు.

చర్ల, ఫిబ్రవరి 14: పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు గురుదేవ్ విద్యాలయం అధ్యాపకులు, విద్యార్థులు నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజవానుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

పాఠశాలలో బాలమేళా

పర్ణశాల, ఫిబ్రవరి 14: మండలంలోని పర్ణశాల జడ్పీహెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్స్ స్థాయి బాలమేళాను ఎంపీయూపీఎస్ చిన్నబండిరేవు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలోని 24 పాఠశాలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను ప్రదర్శించారు. ఎంఈవో సమ్మయ్య బాలమేళాను ప్రారంభించారు.

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

దమ్మపేట, ఫిబ్రవరి 14: ఈ నెల 13న పాల్వంచ శ్రీనివాస కాలనీ క్రీడామైదానంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో మండలంలోని చీపురుగూడెం పాఠశాల నుంచి ఎనిమిది విద్యార్థులు పాల్గొన్నారు. అండర్-14, అండర్ 16 కేటగిరీల్లో ఐదుగురు ప్రథమ స్థానాల్లో నిలిచి, ఈ నెల 18న హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని హెచ్ఎం సునీత, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

ముగిసిన ఎదురుగుట్టల జాతర

మూడవ రోజు జాతరలో భక్తులు

చర్ల, ఫిబ్రవరి 14: చర్ల మండలం సుబ్బంపేట పంచాయతీ ఎదురుగుట్టల వద్ద మూడు రోజులుగా జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర శుక్రవారం ముగిసింది. మూడు రోజులపాటు జరిగిన ఈ జాతరలో రాష్ట్రం నుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వేలాదిగా భక్తులు వచ్చి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. చిన్న మేడారంగా గుర్తింపుపొందిన ఎదురుగుట్టల జాతరలో శుక్రవారం వనదేవతలు సమ్మక్క సార్లమ్మకు గంగాస్నానం చేయించి గుట్టకు చేర్చారు. భక్తులు అధికసంఖ్యలో అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

అబ్దుల్ కలాం కాలేజీకి నాక్ బీ++ గ్రేడ్

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 14: మండలంలోని వేపలగడ్డలోగల అబ్దుల్‌కలాం ఇంజినీరింగ్ కాలేజీకి నాక్ బీ++ గుర్తింపు వచ్చినట్లు చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ తెలిపారు. గుర్తింపు వచ్చిన సందర్భంగా కళాశాలలో శుక్రవారం వేడుక జరిగింది. వారు మాట్లాడుతూ... నాలుగు పాయింట్ల కుగాను 2.92 సీజీపీఏతో బీ++ గ్రేడ్ వచ్చిందని, ఇది ఐదేళ్లపాటు ఉంటుందని వివరించారు. ప్రిన్సిపాల్ దయాకర్, నాక్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్లు అందజేత

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 14: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్, ఫ్యామిలీ పెన్షనర్లకు టీఎస్‌జీఆర్‌ఈఏ జిల్లా సహాయ అధ్యక్షులు ఎన్ఎస్.అజరయ్య పర్యవేక్షణలో మీసేవా, టీయాప్‌ఫోలియో, జీవన్‌ప్రమాన్ ద్వారా శాఖ పరిధిలో ఉన్న పెన్షనర్లకు శుక్రవారం ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. 35 మందికి లైఫ్ సర్టిఫికెట్లు అందజేశారు. సత్తిరాజు, గాంధీ, తులసమ్మ, కొండమ్మ, పెన్షనర్లు పాల్గొన్నారు.

రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

భద్రాచలం, ఫిబ్రవరి 14: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5 కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు స్వామివారికి ధరింపజేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు.

భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ప్రముఖులు

భద్రాచలం, ఫిబ్రవరి 14: భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం ఖమ్మం నగర మేయర్ నీరజ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. రోహిణి గ్రూప్ అధినేత రామబ్రహ్మం, కమర్షియల్ చాంపియన్ అశోక్‌రెడ్డి, యూనిట్ లీడ్ జీవీఎస్ నాయుడు, క్లస్టర్ కమర్షియల్ లీడ్ ఇండియా మోహన్‌బాబు రామయ్యను దర్శించుకుని నిత్యకల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

కేవోసీలో సీసీ కెమెరాలు ఉండాలి

టేకులపల్లి, ఫిబ్రవరి 14: చోరీలు తదితర ఘటనలను నివారించేందుకు కోయగూడెం ఉపరితల గనిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. భద్రత, రక్షణ తదితరాంశాలపై కోయగూడెం ఉపరితల గని సిబ్బందికి, అధికారులకు, కార్మికులకు ఆయన శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రధాన కూడలిలో, కార్యాలయాల్లో, జన సంచార ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యకలాపాలు తదితరాలపై అవగాహన కల్పించారు. సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బోడు ఎస్సై శ్రీకాంత్, కేవోసీ ప్రాజెక్ట్ మేనేజర్ సౌరబ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 14: క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక దేహధారుఢ్యాన్ని పెంపొందిస్తాయని సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందూనాయక్ అన్నారు. శుక్రవారం సారపాకలోని రాజీవ్‌నగర్ క్రికెట్ గ్రౌండ్‌లో సంత్‌శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా 2025 సూపర్-8 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. టోర్నమెంట్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతులను చందునాయక్, పాకాల దుర్గాప్రసాద్ విజేతలకు అందజేశారు. గుగులోత్ రాంబాబు, నూనావత్ నరేష్, చంద్ర, శంకర్, రంజిత, ఏసు, చందర్, రఘు, విక్రమ్, బర్మావత్ కిషన్, రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ఆళ్ళపల్లి, ఫిబ్రవరి 14: విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఆళ్ళపల్లి ఎంఈవో శాంతారావు అన్నారు. శుక్రవారం మండలంలోని మైలారం పాఠశాలలో క్రీడా సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడలు మానసికి ఉల్లాసానికి దోహదం చేస్తాయని, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, ఊరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జోగ రాంబాబు, జి.కుమార్ రాజా, బాయమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

విత్తన భరోసాపై అవగాహన సదస్సు

చుంచుపల్లి, ఫిబ్రవరి 14: విత్తన భరోసాపై కొత్తగూడెంలోని కృషి విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్‌లోని విత్తన పరిశోధన, సాంకేతిక సెంటర్ బాధ్యులు సంయుక్తంగా రైతులకు వారి పొలాల్లో శుక్రవారం అవగాహన కల్పించారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రభావతి, శాస్త్రవేత్తలు డాక్టర్ సుకుమార్, డాక్టర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ జామాయిల్ ప్లాంటేషన్‌లో మంటలు

అశ్వారావుపేట (ములకలపల్లి), ఫిబ్రవరి 14: ములకలపల్లి మండలం మూకమామిడి సమీపంలో అటవీ శాఖకు చెందిన జామాయిల్ తోటకు శుక్రవారం మంటలు అంటుకున్నాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చారు. మంటలను అదుపు చేశారు.

సీడ్ మొక్కజొన్న సాగుపై విచారణ
'నమస్తే' ఎఫెక్ట్

మొక్కజొన్నను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 14: మండలంలో సీడ్ మొక్కజొన్న సాగుపై వ్యవసాయాధికారులు విచారణ చేపట్టారు. నారాయణపురం సమీపంలో మొక్కజొన్న తోటలను శుక్రవారం వ్యవసాయాధికారి శివరామ్ ప్రసాద్ పరిశీలించారు. రైతులు తుమ్మల మణికంఠతో, గొంది రమేష్‌తో మాట్లాడారు. విత్తన ఉత్పత్తిపై మొక్కజొన్న సీడ్ కంపెనీలు రైతులతో చేపట్టిన ప్రయోగ సాగుపై 'నమస్తే తెలంగాణ' లో గురువారం 'సీడ్ మాయాజాలం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా వ్యవసాయాధికారి బాబూరావు స్పందించారు. ఆయన ఆదేశంతో మండల వ్యవసాయాధికారి శివరాం ప్రసాద్ విచారణ చేపట్టారు. రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఏఈవోలు సతీష్, షకీరా భాను పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED
★ ప్రముఖ రియల్ ఎస్టేట్స్ ఆఫీసు, ఖమ్మం నందు అనుభవం కలిగిన డ్రైవర్స్, కారు డ్రైవర్‌గా పని చేయుటకు కావలెను. సంప్రదించవలసిన నెంబర్లు : 9985953170, 9640231009
KMM

GOLD FINANCE
★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

పేరు మార్పు
వెంపటి ప్రభాకర్ రావు (పాత పేరు), S/o. వెంపటి రామకోటయ్య, R/o. ఇ.నెం. 1-61, ఏదులాపురం గ్రామం, ఖమ్మం రూరల్ మం||, ఖమ్మం జిల్లా. అను నా పేరును వెంపటి ప్రభాకర్ (కొత్త పేరు), S/o. వెంపటి రామకోటయ్య గా మార్చుకున్నాను.

పేరు మార్పు
వెంపటి సింధు (పాత పేరు), W/o. వెంపటి పవన్ కుమార్, R/o. ఇ.నెం. 11-11-179/2/202/A/1, ఉషశ్రీ టవర్స్, కొత్త బస్టాండ్, బైపాస్ రోడ్, ఖమ్మం అర్బన్ మం||, ఖమ్మం జిల్లా. అను నా పేరును పసుపులేటి సింధు (కొత్త పేరు), W/o. వెంపటి పవన్ కుమార్ గా మార్చుకున్నాను.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

హెచ్ఐవీపై అవగాహన

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 14: తెలంగాణ గవర్నమెంట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు దిగాడ్ తెరిస్సా మహిళా మండలి సంస్థ ద్వారా మణుగూరు మండలం తోగ్గూడెంలోని మినీ మేడారం జాతరలో హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఇల్లెందు, ఫిబ్రవరి 14: ఆటో, మోటర్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లెందు శ్రీదేవి ట్రాన్స్‌పోర్ట్‌లో మోహన్ రావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20న 'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలని కోరారు.

టీబీ హెల్త్ క్యాంప్

రామవరం, ఫిబ్రవరి 14: స్థానిక నేతాజీ ప్రైమరీ స్కూల్ సీఆర్‌పీ క్యాంపులో టీబీ హెల్త్ క్యాంపును శుక్రవారం డాక్టర్ రాము నిర్వహించారు. టీబీ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది కృష్ణవేణి, శ్రీనివాసరావు, రాజేశ్వరి, కవిత, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, అలివేలు, రాధిక, ఆశాలు రాజమణి, భవాని పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 14: ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్‌ను మండలంలోని రెడ్డిగూడెంలో న్యూ డెమోక్రసీ నాయకులు ఆవిష్కరించారు.

మిర్చికి మద్దతు ధర ఇవ్వాలి

జూలూరుపాడు, ఫిబ్రవరి 14: క్వింటాల్ మిర్చికి కనీస మద్దతు ధరగా రూ.25వేలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు యాసా నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ స్థానిక కార్యాలయంలో శుక్రవారం మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. నాయకులు వల్లమల చందర్‌రావు, గార్లపాటి వెంకటి, గడిదేశి కనకరత్నం, అనగంటి సత్యనారాయణ, బోడ అభిమిత్ర, పెరుమాళ్ల పవన్ పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

చుంచుపల్లి, ఫిబ్రవరి 14: లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల పంచాయతీ శివారు గంగమ్మ కాలనీ, క్రాంతినగర్, మైలారం మధ్య గుంపు, జీవాల గుంపు గొత్తికోయ గ్రామాల్లో గిరిజనులకు దుస్తులను తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేసన్ బాధ్యులు శుక్రవారం పంపిణీ చేశారు.

గీత కార్మిక సంఘం కమిటీ ఎన్నిక

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 14: అశ్వారావుపేట మండల గీత కార్మిక సంఘం నూతన కమిటీని శుక్రవారం జరిగిన సమావేశం ఎన్నుకుంది. అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్, కార్యదర్శిగా మోర్ల దుర్గారావు, ఉపాధ్యక్షుడిగా ఆరేపల్లి రామగౌడ్ ఎన్నికయ్యారు.

బోధన సిబ్బందికి క్రీడాపోటీలు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 14: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాయి బోధన సిబ్బందికి మూడు రోజులపాటు క్రీడలు, సాంస్కృతిక, సాహిత్య పోటీలు ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో జరుగుతాయి. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

అశ్వారావుపేట, ఫిబ్రవరి 14: పట్టణంలోని గుర్రాల చెరువు, మారుతీనగర్ అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో ముత్తమ్మ శుక్రవారం సందర్శించారు. సూపర్‌వైజర్ విజయలక్ష్మి, టీచర్లు పాల్గొన్నారు.

'ఆత్మ గౌరవ సభ' పోస్టర్ ఆవిష్కరణ

అశ్వారావుపేట, ఫిబ్రవరి 14: ఆర్ఎంపీలు, పీఎంపీల ఆత్మ గౌరవ సభ ఈ నెల 18న హైదరాబాద్‌లో జరగనుంది. ఈ కార్యక్రమ వాల్ పోస్టర్‌ను ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యవరపు జగదీష్ శుక్రవారం అశ్వారావుపేటలో ఆవిష్కరించారు.

నైపుణ్య అభివృద్ధిపై అవగాహన

పాల్వంచ, ఫిబ్రవరి 14: నైపుణ్యాభివృద్ధిపై స్థానిక గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలో శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది.నెబీ శిక్షకుడు అజయ్‌కుమార్ ఉపాధ్యాయ్ ప్రధానోపన్యాసం చేశారు.

తునికాకు ప్రూనింగ్ పనులు చేపట్టాలి

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 14: తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే చేపట్టాలన్న డిమాండుతో కార్మికులు శుక్రవారం మండలంలోని ఇల్లెందు ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

చుంచుపల్లి, ఫిబ్రవరి 14: బృందావనం, చుంచుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా ఉండదని చుంచుపల్లి ఏఈ లక్ష్మీనరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యానగర్ కాలనీ, నందాతండా, హౌసింగ్ బోర్డు, రాందాస్ తండా, చుంచుపల్లి తండా, ఎన్‌కే నగర్, బదావత్ తండా, బాబూక్యాంప్, రాంనగర్, సర్వారం, బస్టాండ్, పోస్టాఫీస్ ఏరియాల్లో ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రేమికుడి ఆత్మహత్య

పాల్వంచ, ఫిబ్రవరి 14: భగ్న ప్రేమికుడైన ఓ యువకుడు.. ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ముర్సివబాద్ జిల్లా సహాపూర్ ముస్సిపూర్ గ్రామానికి చెందిన గోలెం(19), తన మేనమామ షేక్ రహ్మతుల్లా, మరో నలుగురు కుటుంబీకులతో కలిసి పాల్వంచలోని మెడికల్ కాలేజీలో తాపీ పనుల కోసం సతీష్ అనే కాంట్రాక్టర్ వద్దకు నెల క్రితం వచ్చాడు. వీరంతా కలిసి, కాలేజీ పక్కనే తాత్కాలికంగా నివాసం ఏర్పాటు చేసుకున్నారు. గురువారం సాయంత్రం నాలుగు గంటలు దాటిన తర్వాత, గోలెం ఒక్కడే తన వాళ్లెవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడు. ఆరు గంటల తర్వాత రహ్మతుల్లా, మిగతా కుటుంబీకులు కలిసి అతడి కోసం చుట్ట